వార్త నిర్భయం లో రిపోర్టర్లు కావలెను
సమాజం పట్ల అవగాహన, ప్రజా సమస్యలను ఎత్తిచూపగలిగే చైతన్యం ఉన్నవారికి ఇదే ఆహ్వానం..
తెలంగాణ& ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా
పనిచేసేందుకు విలేకరులు కావలెను
సంచలనాల కథనాలతో సరికొత్త జర్నలిజం విలువలతో మీడియారంగంలో కొత్త శకం..
వార్తను వార్తలాగా రాసే దమ్మున్న జర్నలిజంతో. చైర్మన్ .ఎడిటర్ కాడేపాగు అశోక్ నేతృత్వంలో
సంప్రదించవల్సిన పోన్ నెం:
9949490828

తెలుగు దినపత్రిక
వార్త నిర్భయం
సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!
www.vaarhtanirbhayam.com
ఎడిటర్ కాడేపాగు అశోక్
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ



తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 171 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 17 - మే - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,

# చట్టం బండి చుట్టమా..?

### చట్టం ఎవరికీ చుట్టం కాకూడదులి

### అధికార గర్వంతో ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటే సమాజం ఎటు పోతుందిలి

హైదరాబాద్ మే 16 (వార్త నిర్భయం) రేపటి తరాన్ని చూస్తుంటే భయం వేస్తుంది. రోజురోజుకూ మనం ఎంత అనాగరికంగా మారుతున్నామో అనే సిగ్గు కలుగుతుంది. అధికారం, పలుకుబడి ఉన్నవారి పిల్లలు నేరాలకు పాల్పడినా ఏమీ కాదు అనే ధోరణి సమాజానికి ప్రమాదకర సందేశం ఇస్తుంది.

అహంకారమే అరాచకానికి మూలం:

'మా నాన్నకు అధికారం ఉంది, మా వెనుక బలగం ఉంది, మేము ఏం చేసినా చెల్లుతుంది' అనే భావన కొంతమంది యువకుల్లో నైతిక విలువలను నాశనం చేస్తోంది. ఉన్నత కుటుంబాల్లో పుట్టి ఆదర్శంగా నిలవాల్సిన వారే అమానవీయ ఘటనలకు పాల్పడుతున్నారు. పోలీసులకు పట్టుబడినా వెంటనే బయటకు వచ్చేయొచ్చు, అధికారం ఉపయోగించి శిక్షను ఆపేయొచ్చు అనే ధీమా వారిని మరింత రెచ్చగొడుతోంది. తల్లిదండ్రులు సంపద, అధికారం ఇచ్చారు కానీ బాధ్యత, క్రమశిక్షణ నేర్పడంలో విఫలమవుతున్నారు. బడాబుల పిల్లల చేతిలో బాధితులైన ఆడపిల్లల జీవితాలు ఛిద్రమైనప్పుడు న్యాయం అందని



ద్రాక్షలా మారుతోంది. నిందితులు ప్రభావవంతమైన వారైతే సాక్ష్యాల తారుమారు, పోలీసులపై ఒత్తిడి, కేసుల జాప్యం సర్వసాధారణం అవుతోంది. బాధితులకు ఉచిత న్యాయసహాయం, సాక్షుల రక్షణ, సామాజిక మద్దతు లేకపోతే న్యాయం జరిగే అవకాశం తక్కువ. నిందితుడి స్థాయి చూడకుండా చట్టం తన పని తాను చేసుకుపోవాలి. జెస్సికాల్ హత్య కేసులో రాజకీయ ఒత్తిడితో నిందితుడు మొదట తప్పించుకున్నాడు. ప్రజా ఉద్యమం తర్వాతే జీవిత ఖైదు పడింది. ప్రియదర్శిని మట్టూ కేసులోనూ సామాజిక ఒత్తిడితోనే హైకోర్టు కఠిన శిక్ష విధించింది. నిర్భయ ఘటన



తర్వాత 2013లో చట్టాల్లో మార్పులు వచ్చాయి. కఠిన శిక్షలు, కొత్త సెక్షన్లు చేర్చారు. ఉన్నావ్, హాథ్రస్ కేసుల్లో రాజకీయ పలుకుబడి ఉన్న నిందితులను సుప్రీంకోర్టు జోక్యంతో వేరే రాష్ట్రానికి బదిలీ చేసి విచారించాల్సి వచ్చింది. ఇవన్నీ చట్టం ముందు ఎవరూ గొప్పకాదు అనే సందేశం ఇచ్చాయి.

### సత్వర న్యాయమే పరిష్కారం:

కఠినమైన చట్టాలు ఉంటే సరిపోదు. వాటిని సక్రమంగా అమలు చేయాలి. ఏళ్ల తరబడి విచారణ జరిగితే నేరస్థులకు భయం ఉండదు. నెలల వ్యవధిలో శిక్ష పడాలి. నేరం చేసినవాడు నేరస్థుడే తప్ప ప్రముఖుడి కొడుకుగా చూడకూడదు.

పోలీస్ దర్యాప్తు వ్యవస్థ స్వతంత్రంగా పనిచేయాలి. దర్యాప్తు, బందోబస్తు పనులు వేరు చేయాలి. నిర్ణీత కాలంలో చార్జిషీట్ దాఖలు తప్పనిసరి చేయాలి. వాయిదాల సంస్కృతికి స్వస్తి చెప్పాలి. బాధితులు, సాక్షుల రక్షణ లేకపోతే కేసులు వీగిపోతాయి

### .సమాజం మేల్కోవాలి.

వ్యవస్థలు సక్రమంగా పనిచేయని చోట ప్రజాస్వామ్యం విఫలమవుతుంది. న్యాయం ఆలస్యం అవడం అంటే న్యాయాన్ని నిరాకరించడమే. గతంలో బాధితుల పక్షాన ప్రజలు రోడ్లపైకి వచ్చినప్పుడే వ్యవస్థ కదిలింది. చట్టం దోషి వెనుక ఉన్న అధికారాన్ని కాకుండా బాధితురాలి కండ్లలోని కన్నీటిని చూడాలి. చట్టం ముందు అందరూ సమానులే అనే భావన వస్తేనే సామాన్యుడికి భరోసా కలుగుతుంది. లేకపోతే అరాచకమే రాజ్యమేలుతుంది.

## డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే

# భారత్ టాప్


### ప్రజాస్వామ్యానికి మనది మాతృదేశం

- హేగ్‌లో ప్రవాస భారతీయులతో ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం
- భారత్, నెదర్లాండ్స్ కలిసి భవిష్యత్ సరఫరా వ్యవస్థపై దృష్టి
- సెమీకండక్టర్ తయారీలో భారత్ కీలక ముందడుగు వేసిందన్న మోదీ



ఢిల్లి : నెదర్లాండ్స్ పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ ది హేగ్ నగరంలో ప్రవాస భారతీయులతో నిర్వహించిన సమావేశంలో భారత పురోగతి, ప్రపంచ సవాళు ,, భారత్- నెదర్లాండ్స్ సంబంధాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రవాస భారతీయుల ఉత్సాహం చూస్తుంటే తాను భారత్‌లోని ఏదో పండుగలో పాల్గొన్నట్లుగా అనిపించిందని ప్రధాని వ్యాఖ్యానించారు. నెదర్లాండ్స్ నాయకత్వంతో ఎప్పుడు మాట్లాడినా అక్కడి భారతీయుల కృషి, మిగతా..2లో

## తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత 'ఎస్ఐఆర్'..
## జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ



- జూన్ 25 నుంచి జులై 24 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ
- ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు
- జులై 31న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ విడుదల
- జులై 31-ఆగస్టు 30 మధ్య అభ్యంతరాల స్వీకరణ
- అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా

హైదరాబాద్: తెలంగాణలో వచ్చే నెల 15 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ ప్రారంభమవుతుందని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వెల్లడించారు. ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియకు సంబంధించిన వివరాలను శనివారం ఆయన మీడియాతో పంచుకున్నారు. జూన్ 25 నుంచి జులై 24 వరకు అధికారులు, బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి

## మొత్తం మహిళా లోకాన్నే
# అవమానిస్తున్నారు

- అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్న కవిత
- సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్
- ఉద్యమకారులను గుర్తించే కమిటీలో మహిళలకు స్థానం లేకపోవడంపై విమర్శ




వివరాలు 2లో..

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2 నాటికి తెలంగాణ ఉద్యమకారులకు, అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సంక్షేమంపై ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును తప్పుబడుతూ తీవ్ర విమర్శలు గుప్పించారు. జూన్ 2న జరిగే రాష్ట్ర ఆవిర్భావ వేడుకల వేదికగానే తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, అలాగే అమరవీరుల కుటుంబాలకు సమరయోధుల పెన్షన్లు అందించే ప్రక్రియను ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణలో భూముల రేట్లకు రెక్కలు..
## ఒక్కసారిగా రూ.15 లక్షలు పెంపు!



2లో..

### తెలంగాణలో త్వరలోనే భూముల మార్కెట్ విలువ పెంచబోతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

హైదరాబాద్: రాష్ట్రంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద కేంద్ర ప్రభుత్వ వాటాగా రావలసిన నిధులు ఇంకా రాలేదని వీటికోసం ఈ ఏడాది మార్చి నుంచి ఎదురుచూస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కేంద్రం ఒక్కో ఇంటికి సుమారు 1లక్షా13 వేల రూపాయిల వాటా విడుదల కావాల్సి ఉందని కేంద్రం నుంచి నిధుల వస్తాయన్న నమ్మకంతో ఇందిరమ్మ లబ్దిదారులకు ఫైనల్ బిల్ ఆపినట్లు చెప్పారు. ఇప్పటి వరకు కేంద్రం నుంచి గ్రామీణ ప్రాంతానికి ఒక ఇల్లు కూడా మంజూరు కాలేదన్నారు. శనివారం తన ఛాంబర్‌లో మీడియాతో చిట్ చాట్ సందర్భంగా మాట్లాడిన ఆయన.. కేంద్ర ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం పలుమార్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు తాను కూడా ప్రయత్నిస్తున్నలు చెప్పారు. ఒకవేళ కేంద్రం మరో 15-20 రోజుల్లోగా ఆ నిధులను విడుదల చేయకపోతే రాష్ట్ర ప్రభుత్వమే భరించి లబ్దిదారులకు నిధులు అందజేస్తుందని స్పష్టం చేశారు.

## పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు..



- నటుడు విజయ్‌తో పోలికపై స్పందించిన పవన్ కల్యాణ్
- ఒంటరిగా పోటీ చేస్తే ఓడించారని పవన్ వ్యాఖ్య
- పవన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన అంబటి రాంబాబు
- పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడానికి కాదన్న అంబటి
- ప్రజలకు ఇప్పుడే నిజం తెలుస్తోందంటూ విమర్శ

అమరావతి : జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై వైసీపీ నేత అంబటి రాంబాబు ఘాటు విమర్శలు చేశారు. పవన్ తన పార్టీని సీఎం అవ్వడానికి పెట్టలేదని, మరొకరిని సీఎం చేయడానికి పెట్టారని తమకు ఎప్పటినుంచో తెలుసంటూ ఎద్దేవా చేశారు. పవన్ కళ్యాణ్ ఇటీవల మిగతా..2లో

## హైదరాబాద్ ఐపీఎల్ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్



- నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లతో సైబర్ నేరగాళ్ల మోసాలు
- అప్రమత్తంగా ఉండాలంటూ సీపీ సజ్జనార్ హెచ్చరిక
- అధికారిక యాప్ ద్వారానే టికెట్లు కొనాలని సూచన
- మోసాలపై ఫిర్యాదుకు 1930 నంబర్‌కు కాల్ చేయాలి

హైదరాబాద్: నగరంలో ఐపీఎల్ ఫీవర్ తారాస్థాయికి చేరుకుంది. ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో ఈ నెల 22న సన్‌రైజర్స్ హైదరాబాద్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనున్న మ్యాచ్‌కు విపరీతమైన డిమాండ్ నెలకొంది. విరాట్ కోహ్లీ, ప్యాట్ కమిన్స్ వంటి స్టార్ ఆటగాళ్ల పోరును ప్రత్యక్షంగా వీక్షించాలన్న అభిమానుల ఆతృతను సైబర్ నేరగాళ్లు సొమ్ము చేసుకుంటున్నారు. మిగతా..2లో

## ఘోర రోడ్డు ప్రమాదంలో
## నలుగురు మహిళలు దుర్మరణం..



- కాకినాడ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ప్రమాదం
- రోడ్డు దాటుతున్న మహిళలను ఢీకొట్టిన టిప్పర్
- అక్కడికక్కడే నలుగురు మహిళలు దుర్మరణం
- వాహనాన్ని వదిలేసి పరారైన డ్రైవర్
- మహిళల మృతి తనను కలచివేసిందన్న లోకేష్

అమరావతి : కాకినాడ రూరల్ పరిధిలోని కొవ్వూరు బ్రిడ్జి సమీపంలో ఈ ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చీడగ గ్రామానికి చెందిన కొందరు మహిళా కూలీలు ఉపాధి హామీ పనుల కోసం కాలినడకన రోడ్డు దాటుతుండగా, కాకినాడ వైపు నుంచి అత్యంత వేగంగా, నిర్లక్ష్యంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ వారిని బలంగా ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో తీవ్ర రక్తస్రావమై సత్యవతి, కృష్ణవేణి, చిట్టెమ్మ, అన్నవరం అనే నలుగురు మహిళా కూలీలు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు.

## నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు
# కార్యక్రమాలే నా ప్రాధాన్యం

- పరిశుభ్రత, పేదరిక నిర్మూలన, జనాభా పెరుగుదల, భూ రికార్డుల ప్రక్షాళనే తన ప్రాధాన్యతలని స్పష్టం చేసిన సీఎం
- రాష్ట్రవ్యాప్తంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన చంద్రబాబు
- ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవద్దు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలన్నదే తన సంకల్పమని వెల్లడి
- గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ, విధ్వంసానికి, అభివృద్ధికి ఉన్న తేడాను గమనించాలని ప్రజలకు పిలుపు
- నరసన్నపేట నియోజకవర్గానికి పలు అభివృద్ధి పనులను మంజూరు చేస్తూ వేదికపై నుంచే హామీ



అమరావతి : శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో జరిగిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' ప్రజా వేదిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు తన ప్రభుత్వ దార్శనికతను, భవిష్యత్ ప్రణాళికలను ఆవిష్కరించారు. తన మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలే రాష్ట్ర భవిష్యత్తుకు మూలస్తంభాలని ఆయన పునరుద్ఘాటించారు. రాష్ట్రాన్ని పరిశుభ్రంగా మార్చే 'స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర', పేదలకు అండగా నిలిచే సంక్షేమ పథకాలు, జనాభా సమతుల్యత, భూ రికార్డుల ప్రక్షాళన తన జీవితాశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభించి, రాష్ట్రాన్ని చెత్త రహితంగా మార్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు.

### నా జీవితాశయం ఇదే.. నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం

ప్రజల అభిమానాన్ని చూస్తుంటే ఎంత కష్టపడినా తక్కువేననిపిస్తోందని మిగతా..2లో

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి



2లో

- కూటమి పాలనలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైందన్న జగన్
- రాష్ట్రం అభివృద్ధి చెంది ఉంటే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ప్రశ్న
- ఆదాయం తగ్గిపోవడాన్ని ప్రభుత్వం సంపద సృష్టి అని ఎలా పిలుస్తుందన్న జగన్

అమరావతి : కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ పూర్తిగా చిన్నాభిన్నమైందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. పాలనలో కేవలం అవినీతి, డైవర్షన్ పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయని విమర్శించారు.

మొదటి పేజి తరువాయి

## కూటమి పాలనలో అవినీతి, డైవర్షన్

# పాలిటిక్స్ మాత్రమే కనిపిస్తున్నాయి

2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర జీఎస్డీపీ వృద్ధి రేటు 10.75 శాతంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారని, ఒకవేళ అదే నిజమైతే ప్రభుత్వ ఆదాయ వృద్ధి రేటు ఎందుకు 3.22 శాతానికి పడిపోయిందని జగన్ ప్రశ్నించారు. రాష్ట్రం నిజంగానే అభివృద్ధి చెందితే, దానికి అనుగుణంగా ప్రభుత్వానికి వచ్చే రెవెన్యూ కూడా పెరగాలి కదా అని ఆయన నిలదీశారు. వైసీపీ పాలనలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో పన్నుల ద్వారా రాష్ట్రానికి రూ. 85,922.23 కోట్ల ఆదాయం వచ్చిందని జగన్ గుర్తుచేశారు. గడిచిన రెండేళ్లలో సాధారణంగా ఉండాల్సిన 8 శాతం వృద్ధి రేటును పరిగణనలోకి తీసుకున్నా, 2025-26 నాటికి ఈ పన్నుల ఆదాయం రూ. 1,00,219.69 కోట్లకు చేరాల్సి ఉందన్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వ హయాంలో వాస్తవంగా వచ్చింది కేవలం రూ. 86,552.68 కోట్లు మాత్రమేనని చెప్పారు. ఈ లెక్కల ప్రకారం అంచనాల కంటే దాదాపు రూ. 13,667 కోట్ల మేర రాష్ట్ర ఆదాయం తగ్గిపోవడాన్ని చంద్రబాబు ప్రభుత్వం 'సంపద సృష్టి' అని ఎలా పిలుస్తుందని జగన్ మోహన్ రెడ్డి ప్రశ్నించారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో

# నలుగురు మహిళలు దుర్మరణం..

ప్రమాదం జరిగిన వెంటనే టిప్పర్ లారీ డ్రైవర్ వాహనాన్ని అక్కడే వదిలేసి పరారయ్యాడు. ఈ ఘోర రోడ్డు ప్రమాద ఘటనపై రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పొట్టకూటి కోసం ఉదయాన్నే ఉపాధి పనులకు వెళుతూ నలుగురు మహిళా కార్మికులు ఇలా దుర్మరణం పాలవ్వడం తనను ఎంతగానో కలచివేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మంత్రి, కూటమి ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మరో ఇద్దరు కూలీలను కాకినాడ సర్వజనాస్పత్రికి తరలించగా, వారికి మెరుగైన అత్యవసర వైద్యం అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. కాగా, ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కాకినాడ రూరల్ పోలీసులు పరారైన లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## మొత్తం మహిళా లోకాన్నే అవమానిస్తున్నారు

ఉద్యమకారుల గుర్తింపు కోసం ప్రభుత్వం వేసిన ప్రత్యేక కమిటీలో ఒక్క మహిళకు కూడా చోటు కల్పించకపోవడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ఉద్యమంలో క్రియాశీలంగా పోరాడిన సమస్త మహిళా లోకాన్ని అవమానించడమేనని మండిపడ్డారు. కేవలం కమిటీలతో కాలయాపన చేయడం కాంగ్రెస్ ప్రభుత్వానికి అలవాటేనని, ఒకవేళ జూన్ 2 లోపు ఈ ప్రక్రియకు శ్రీకారం చుట్టకపోతే ఉద్యమకారుల సంఘాలతో కలిసి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి, వారిని గౌరవించేందుకు సూచనలు చేసేలా రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పటికే జీఓ నంబర్ - 679 ద్వారా ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీకి కె.కేశవరావు ఛైర్మన్ గా వ్యవహరిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, అద్దంకి దయాకర్, రాములు నాయక్, శోభన్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉన్నారు.

## హైదరాబాద్ ఐపీఎల్ మ్యాచ్ టికెట్లకు భారీ డిమాండ్

నకిలీ యాప్‌లు, మోసపూరిత వెబ్‌సైట్ల ద్వారా టికెట్ల విక్రయం పేరుతో భారీ దోపిడీకి తెరలేపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ క్రికెట్ ప్రియులకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలైన ఫేస్‌బుక్, 'ఎక్స్' (ట్విట్టర్), ఇన్‌స్టాగ్రామ్‌లలో ఐపీఎల్ టికెట్లపై ఆకర్షణీయమైన ప్రకటనలు వెల్లువెత్తుతున్నాయి. ఐపీఎల్ అధికారిక టికెటింగ్ భాగస్వామి అయిన 'డిస్ట్రిక్ట్' యాప్‌ను పోలిన నకిలీ యాప్‌లను, క్లోన్ వెబ్‌సైట్లను సైబర్ నేరగాళ్లు సృష్టించారు. అసలు యాప్‌ను తలపించేలా లోగోలు, డిజైన్లు ఉపయోగించి, తక్కువ ధరలకే ప్రీమియం స్టాండ్ టికెట్లు ఇస్తామంటూ ఊరిస్తున్నారు. ఈ నకిలీ యాప్‌లను గూగుల్ ప్లే స్టోర్ లేదా ఏపీకే ఫైల్స్ రూపంలో డౌన్‌లోడ్ చేసుకునేలా లింకులను పంపిస్తున్నారు. ఈ మోసాలపై సీపీ సజ్జనార్ 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. "సోషల్ మీడియాలో వచ్చే అనధికారిక ఐపీఎల్ టికెట్ ప్రకటనలను నమ్మవద్దు. అధికారిక యాప్‌ను పోలిన నకిలీ లింకులను క్లిక్ చేసి టికెట్లు బుక్ చేస్తే మీ డబ్బు గల్లంతవ్వడం ఖాయం. డబ్బులు కోల్పోవడమే కాకుండా, మీ బ్యాంకు ఖాతా వివరాలు కూడా నేరగాళ్ల చేతికి చిక్కే ప్రమాదం ఉంది" అని హెచ్చరించారు. మ్యాచ్ చూడాలనే ఉత్సాహంతో సోషల్ మీడియా లింకులు, బ్లాక్ మార్కెట్ టికెట్ల ప్రకటనలను నమ్మి మోసపోవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. ఇలాంటి నకిలీ యాప్‌లు, వెబ్‌సైట్లపై నిఘా ఉంచామని, ఎవరికైనా అనుమానాస్పద సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 1930 లేదా స్థానిక సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేయాలని కోరారు. క్రికెట్ అభిమానులు తమ కష్టార్జితాన్ని కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.

## తెలంగాణలో 25 ఏళ్ల తర్వాత

# 'ఎస్ఐఆర్'.. జూన్ 15 నుంచి ప్రక్రియ షురూ

ఓటర్ల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎన్యుమరేషన్ ఫామ్‌లు ఇస్తారని సుదర్శన్ రెడ్డి వివరించారు. ప్రతి ఓటర్‌కు రెండు ఫామ్‌లు అందుతాయన్నారు. అందులో ఒకటి నింపి తిరిగి బీఎల్‌వోలకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. రెండో ఫామ్‌ను ఓటరు తమ వద్దే అక్‌నాలెడ్జ్‌మెంట్ కింద ఉంచుకోవచ్చని వివరించారు. ఆన్‌లైన్‌లో ఓటర్ల నమోదు కోసం ఒశీవతీం.వఛఱ.స్త్రశీజ.ఱఅ వెబ్‌సైట్ ద్వారా కూడా ఎన్యుమరేషన్ చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్యుమరేషన్ ఫామ్‌ల ఆధారంగా జులై 31న ముసాయిదా ఓటరు జాబితా విడుదల చేస్తామని వెల్లడించారు. దీన్ని రాజకీయ పార్టీలకు అందిస్తామన్నారు. అలాగే వెబ్‌సైట్‌లోనూ అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ డ్రాఫ్ట్‌పై జులై 31 నుంచి ఆగస్టు 30 వరకు ఓటర్లు తమ అభ్యంతరాలను తెలియజేయొచ్చని సుదర్శన్ రెడ్డి తెలిపారు. వచ్చిన ఫిర్యాదులన్నింటినీ పరిశీలించిన తర్వాత అక్టోబర్ 1న తుది ఓటరు జాబితాను అధికారికంగా ప్రచురిస్తామని వెల్లడించారు. తెలంగాణలో దాదాపు 25 ఏళ్ల క్రితం ఈ 'ఎస్ఐఆర్' ప్రక్రియ జరిగిందని గుర్తుచేశారు.

# పవన్ పార్టీ పెట్టింది సీఎం అవ్వడనికి కాదు..

చేసిన వ్యాఖ్యలకు కౌంటర్‌గా అంబటి ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళ నటుడు విజయ్ ఇటీవల రాజకీయాల్లోకి వచ్చి ఒంటరిగా పోటీ చేసి గెలిచిన నేపథ్యంలో, పవన్ కూడా అలాగే గెలవాల్సిందంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న చర్చపై జనసేనాని స్పందించారు. విజయ్‌తో తనకు పోలిక లేదని, గతంలో తాను ఒంటరిగా రెండు చోట్ల పోటీ చేస్తే ప్రజలు ఓడించారని గుర్తుచేశారు. అందుకే పొత్తులతో వెళ్లాల్సి వచ్చిందని ఆయన వివరించారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలనే అంబటి రాంబాబు ఆయుధంగా చేసుకున్నారు. "మీరు సీఎం కావాలని కాదు, ఎవరో సీఎం కావాలని పార్టీ పెట్టారని మాకు ఎప్పుడో తెలుసు. కానీ ఆ విషయం ప్రజలకు ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది" అని అంబటి వ్యాఖ్యానించారు. పవన్ స్వయంగా తన ఓటమిని, పొత్తుల అవసరాన్ని అంగీకరించడంతో, ఆయన రాజకీయ లక్ష్యంపై అంబటి పరోక్షంగా విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో మరోసారి మాటల యుద్ధం మొదలైంది.

## 6రోజుల్లో 6వేల కిలోమీటర్ల నాన్ స్టాప్ జర్నీ

## అరేబియా సముద్రం దాటి వెళ్తున్న అమూర్ ఫాల్కన్

పావురం పరిమాణంలో ఉన్న అమూర్ ఫాల్కన్- అరేబియా సముద్రంపై 6,000 కి.మీ నాన్‌స్టాప్ ప్రయాణం

ఢిల్లీ : పావురం పరిమాణంలో ఉండే చిన్న పక్షి ఎక్కడా ఆగకుండా వేల కిలోమీటర్లు ప్రయాణిస్తోంది. ఖండాలు దాటి, మహాసముద్రాలు మీదుగా సుదీర్ఘ ప్రయాణాన్ని చేస్తోంది. ఆరు రోజుల్లోనే దాదాపు ఆరు వేల కిలోమీటర్లు ప్రయాణించి తిరిగి వస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా శాస్త్రవేత్తల దృష్టిని ఆకర్షిస్తున్న పక్షి అమూర్ ఫాల్కన్. ప్రస్తుతం ఆ పక్షి సోమాలియా నుంచి భారత పశ్చిమ తీరానికి అరేబియా సముద్రాన్ని దాటి వస్తోందని కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ తెలిపారు. ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. '2025 నవంబర్ లో మణిపుర్‌లోని తమేంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న చియులువాన్ ప్రాంతంలో ఈ మూడు అమూర్ ఫాల్కన్లకు శాటిలైట్ ట్యాగ్‌లు అమర్చాం. ఈ పక్షులు దక్షిణాఫ్రికాలోని తమ శీతాకాల నివాస ప్రాంతాల్లో నాలుగు నెలలకుపైగా గడిపిన తర్వాత ఇప్పుడు వసంతకాల వలస ప్రయాణాన్ని ప్రారంభించాయి. తూర్పు ఆసియాలోని తమ సంతానోత్పత్తి ప్రాంతాలకు భారత్ మీదుగా తిరిగి వెళ్తున్నాయి. సోమాలియా నుంచి ఈశాన్య భారతదేశం వరకు ఈ అమూర్ ఫాల్కన్లు దాదాపు 6,000 కిలోమీటర్ల దూరాన్ని ఆరు రోజుల్లో ఎక్కడా ఆగకుండా ప్రయాణిస్తాయి' అని కేంద్ర మంత్రి తెలిపారు.

అరేబియా సముద్రం దాటి!

శాటిలైట్ ట్యాగ్ అమర్చిన ఆడ అమూర్ ఫాల్కన్ అలాంగ్ ప్రస్తుతం భారత పశ్చిమ తీర ప్రాంతం వైపు వస్తోందని భూపేందర్ యాదవ్ తెలిపారు. సోమాలియా నుంచి మే 15 తెల్లవారుజామున ప్రయాణం ప్రారంభించిన ఈ పక్షి ప్రస్తుతం అరేబియా సముద్రాన్ని దాటుతోందని పేర్కొన్నారు. అనుకూలమైన గాలులు వీచడంతో ఈ సముద్ర ప్రయాణాన్ని మూడు రోజుల్లో నాన్‌స్టాప్‌గా పూర్తి చేసే అవకాశం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాంగ్‌తో పాటు ట్యాగ్ చేసిన మగ పక్షి అపాపాంగ్ గతంలో సోమాలియా నుంచి మధ్య భారత్ వరకు 4,750 కి.మీ దూరాన్ని కేవలం 95 గంటల్లో నాన్‌స్టాప్‌గా పూర్తి చేసింది.

అమూర్ ఫాల్కన్ విశేషాలు

అమూర్ ఫాల్కన్ అనేవి ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన దీర్ఘదూర వలస పక్షుల్లో ఒకటి. ఇది కేవలం 150 గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది. అంటే ఒక సోప్ బార్ బరువుతో సమానం. ప్రతి సంవత్సరం ఈ పక్షి సైబీరియా, మంగోలియా, ఉత్తర చైనా ప్రాంతాల్లోని సంతానోత్పత్తి ప్రాంతాల నుంచి దక్షిణాఫ్రికా వరకు దాదాపు 29,000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇది భూమి చుట్టుకొలతలో దాదాపు మూడు- వంతుల దూరంతో సమానం. అంతేకాదు, ఈ ప్రయాణాన్ని ఏడాదికి రెండుసార్లు పూర్తి చేస్తుంది.

# నా జీవితాశయం ఇదే.. ఈ నాలుగు కార్యక్రమాలే నా ప్రాధాన్యం


మొదటి పేజి తరువాయి

చంద్రబాబు తన ప్రసంగాన్ని ప్రారంభించారు. "నా మనసుకు దగ్గరైన నాలుగు కార్యక్రమాలు ఉన్నాయి. మొదటిది రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచే స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర. రెండోది నెల మొదటి తారీఖున పేదలకు పింఛన్లు అందించి వారి బాగోగులు తెలుసుకోవడం. మూడోది జనాభా నియంత్రణ పేరుతో గతంలో జరిగిన పొరపాటును సరిదిద్ది, పిల్లల్ని సంపదగా భావించడం. అందుకే మూడో బిడ్డకు రూ.30,000, నాలుగో బిడ్డకు రూ.40,000 అందిస్తున్నాం. నాలుగోది, గొడ్డలి పార్టీ నాశనం చేసిన భూ రికార్డులను బ్లాక్‌చైన్ టెక్నాలజీతో ప్రక్షాళన చేసి, 2027 మార్చి నాటికి భూతగాదాలు లేని రాష్ట్రంగా మార్చడం" అని తన లక్ష్యాలను వివరించారు.

### స్వచ్ఛాంధ్ర ఉద్యమం.. 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రారంభం

స్వచ్ఛాంధ్ర కార్యక్రమం 17వ సారి నిర్వహిస్తున్నామని, దీని ద్వారా రాష్ట్రంలో మార్పు కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. "స్వచ్ఛత అంటే రోడ్లు, ఇళ్లు శుభ్రంగా ఉండటమే కాదు, మన ఆలోచనలు కూడా స్వచ్ఛంగా ఉండాలి. గత ఐదేళ్లలో రాష్ట్రంలో పేరుకుపోయిన 86 లక్షల మెట్రిక్ టన్నుల లెగసీ వేస్ట్‌ను క్లియర్ చేయడానికి 23 నెలలు పట్టింది. జూన్ నాటికి రాష్ట్రంలో ఎక్కడా చెత్త లేకుండా చేసే బాధ్యత మాది" అని హామీ ఇచ్చారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు, వ్యర్థాల సేకరణకు 'స్వచ్ఛ రథం', పాఠశాలల్లో 'నెట్ జీరో' విధానం వంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా నెల రోజుల పాటు 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.

ఉత్తరాంధ్ర నుంచి వలసలు కాదు.. ఉత్తరాంధ్రకే వలసలు రావాలి



ఉత్తరాంధ్ర అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేకంగా దృష్టి సారించారు. "ఒకప్పుడు దేశంలో ఏ నగరానికి వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉండేది. ఈ పరిస్థితి మారాలి. ఉత్తరాంధ్ర నుంచి వలసలు పోవడం కాదు, ఉత్తరాంధ్రకే వలసలు రావాలి. ఇదే నా సంకల్పం" అని ఆయన స్పష్టం చేశారు. భోగాపురం ఎయిర్‌పోర్ట్, మూలపేట పోర్ట్, డేటా సెంటర్లు, ఐటీ కంపెనీలతో ఉత్తరాంధ్ర దశ, దిశ మారుతోందన్నారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులైన మధ్యవలస స్టేజ్-2, హీరమండలం ఎత్తిపోతల, వంశధార, జంఝావతి ప్రాజెక్టులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని క్యాలెండర్ ప్రకటించారు. 60 ఏళ్ల కల అయిన నేరేడి బ్యారేజ్‌ను ఈ ప్రభుత్వ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

### అవార్డుల అభినందనలు.. నరసన్నపేటకు వరాలు

జాతీయ స్థాయిలో ఉత్తమ పంచాయతీలుగా నిలిచి అవార్డులు సాధించిన అధికారులను, ప్రజాప్రతినిధులను చంద్రబాబు వేదికపై నుంచి అభినందించారు. దేశంలోనే 8 అవార్డులు సాధించి పంచాయతీరాజ్ శాఖ నంబర్ వన్‌గా నిలిచిందని కొనియాడారు. ఇదే స్ఫూర్తితో పనిచేయాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే రమణమూర్తి విజ్ఞప్తి మేరకు, నరసన్నపేటలోని రాజుల చెరువు ఆధునికీకరణ, ఓల్డ్ ఎన్హెచ్ రోడ్డు విస్తరణ, శ్రీముఖలింగం ఆలయ ఉత్సవాలను రాష్ట్ర పండుగగా నిర్వహించడం వంటి పలు అభివృద్ధి పనులకు అక్కడికక్కడే ఆమోదం తెలిపారు. ఎర్రన్నాయుడు పార్క్ కేసును పరిష్కరించే బాధ్యతను కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించారు.

లెక్కలతోనే నా పాలన.. అధికారులకు మార్కులు, క్లాసులు

తన ప్రసంగంలో భాగంగా ముఖ్యమంత్రి, శ్రీకాకుళం జిల్లా అధికారుల పనితీరుపై డేటాతో సహా సమీక్ష నిర్వహించారు. "50 ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి రాష్ట్ర సగటు 72.96% ఉండగా, శ్రీకాకుళం జిల్లాలో 75.2% ఉండటం అభినందనీయం" అని కలెక్టర్‌ను, అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు. రీ-సర్వే, తాగునీరు, బీసీ వెల్ఫేర్ హాస్టల్స్ వంటి విభాగాల్లో మెరుగైన పనితీరు కనబరిచిన వారిని అభినందిస్తూనే, ఆర్టీసీ బస్ సర్వీసులు, గంజాయి నియంత్రణ, సీఎం రిలీఫ్ ఫండ్ అమలులో వెనుకబడిన శాఖల అధికారులను హెచ్చరించారు. పనితీరు మెరుగుపరుచుకోవాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

గొడ్డలి పార్టీతో జాగ్రత్త.. విధ్వంసం, అభివృద్ధికి తేడా ఇదే

గత ప్రభుత్వ పాలనను 'గొడ్డలి పార్టీ'గా అభివర్ణిస్తూ చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. "అధికారం అంటే విధ్వంసం కాదు, ప్రజల జీవితాలను మార్చే అవకాశం. గత ఐదేళ్లు ప్రభుత్వ టెర్రరిజం, కబ్జాలు, అరాచకాలతో ఉత్తరాంధ్ర అభివృద్ధి కుంటుపడింది. బాబాయ్‌ని గొడ్డలితో చంపి, ఆ నింద నాపై వేసి ఎన్నికల్లో గెలిచారు. అలాంటి వారి కొత్త నాటకాలతో మళ్లీ వస్తారు, జాగ్రత్తగా ఉండాలి" అని ప్రజలను హెచ్చరించారు. విధ్వంసానికి, అభివృద్ధికి మధ్య ఉన్న తేడాను గమనించి, రాష్ట్ర భవిష్యత్తు కోసం అభివృద్ధికి అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు.

# డిజిటల్ చెల్లింపుల్లో ప్రపంచంలోనే భారత్ టాప్

మొదటి పేజి తరువాయి

ప్రతిభ గురించి ఎంతో ప్రశంసిస్తారని చెప్పారు. నెదర్లాండ్స్ ఆర్థిక వ్యవస్థకు భారతీయులు అందిస్తున్న సేవలపై ప్రతి భారతీయుడు గర్విస్తున్నాడన్నారు. హేగ్ నగరం భారత్- నెదర్లాండ్స్ స్నేహానికి సజీవ చిహ్నంగా మారిందని ప్రధాని పేర్కొన్నారు. ఎన్నో కష్టాలను దాటుకుని అక్కడ స్థిరపడిన భారతీయ కుటుంబాల కథలు కేవలం వలసల కథలు కాదని, అవి అభివృద్ధి, ఆత్మవిశ్వాసానికి ప్రతీకలని అన్నారు. తరాలు మారినా, దేశాలు మారినా భారతీయ కుటుంబ విలువలు, సంస్కృతి మారలేదని కొనియాడారు. డచ్ భాషను స్వీకరించినా తమ మూల భాషలను, సంప్రదాయాలను ప్రవాస భారతీయులు వదల్లేదని అభినందించారు.

ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం!

ప్రపంచం ప్రస్తుతం అనేక సంక్షోభాలను ఎదుర్కొంటోందని ప్రధాని మోదీ అన్నారు. ముందుగా కరోనా మహమ్మారి వచ్చిందని, ఆ తర్వాత యుద్ధాలు ప్రారంభమయ్యాయని, ఇప్పుడు ఇంధన సంక్షోభం ప్రపంచాన్ని వేధిస్తోందని తెలిపారు. ఈ దశకం ప్రపంచానికి డిజాస్టర్ల దశకంగా మారుతోందని వ్యాఖ్యానించారు. పరిస్థితులు త్వరగా మారకపోతే గత ఎన్నో దశాబ్దాల అభివృద్ధి ఫలితాలు చెదిరిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రపంచ జనాభాలో పెద్ద వర్గం పేదరికంలోకి జారిపడే పరిస్థితి రావచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రపంచ దేశాలు రెసిలియెంట్ సప్లై చైన్ పై దృష్టి పెడుతున్నాయని ప్రధాని తెలిపారు. భారత్, నెదర్లాండ్స్ కలిసి విశ్వసనీయమైన, పారదర్శకమైన, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సరఫరా వ్యవస్థను రూపొందించేందుకు కృషి చేస్తున్నాయని చెప్పారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం కోసం రెండు దేశాలు భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయని వెల్లడించారు. 21వ శతాబ్దంలో భారత్ అవకాశాల భూమిగా ఎదుగుతోందని ప్రధాని పేర్కొన్నారు. భారత్ ఒకేసారి టెక్నాలజీ ఆధారిత దేశంగా, మానవీయ విలువలను కాపాడే దేశంగా ముందుకు సాగుతోందన్నారు. భారత్ ఎంత పురాతనమో, అంత ఆధునికంగా కూడా మారుతోందని వ్యాఖ్యానించారు. డిజిటల్ చెల్లింపుల్లో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ప్రధాని మోదీ తెలిపారు. ప్రస్తుతం దేశంలో నెలకు 20 బిలియన్ డాలర్ల విలువైన డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయని చెప్పారు. స్టార్టప్ రంగంలోనూ భారత్ వేగంగా ఎదుగుతోందని, ఒకప్పుడు కేవలం నాలుగు యూనికార్న్ కంపెనీలు మాత్రమే ఉండగా ఇప్పుడు 100కు పైగా ఉన్నాయని వెల్లడించారు. సెమీకండక్టర్ రంగంలో భారత్ కీలక ముందడుగు వేసిందని ప్రధాని స్పష్టం చేశారు. దేశంలో ఇప్పటికే సెమీకండక్టర్ ప్లాంట్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయని, త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు ప్రపంచ మార్కెట్లలో కనిపిస్తాయని తెలిపారు. భవిష్యత్ సాంకేతిక రంగాల్లో భారత్ స్వయం సమృద్ధి సాధించే దిశగా ముందుకెళ్తోందన్నారు.

ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశం

అంతర్జాతీయ స్థాయిలో భారత్ ప్రతిష్ఠ పెరుగుతోందని ప్రధాని



మోదీ చెప్పారు. ఏఐ సమ్మిట్, జీ20 సమావేశాలను భారత్ విజయవంతంగా నిర్వహించగలిగిందని పేర్కొన్నారు. ప్రపంచ సమస్యల పరిష్కారంలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. భారత ప్రజాస్వామ్య బలం గురించి కూడా ప్రధాని ప్రస్తావించారు. ప్రస్తుతం దేశంలో 90 కోట్ల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని చెప్పారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 64 కోట్ల మంది ఓటు వేశారని వెల్లడించారు. ఈయూ దేశాల మొత్తం జనాభాను కలిపినా 64 కోట్ల మంది ఉండరంటూ భారత ప్రజాస్వామ్య విస్తృతిని వివరించారు. ప్రపంచానికి ప్రజాస్వామ్యానికి భారత్ మాతృదేశమని పేర్కొన్నారు. మే 16 తేదీ తన జీవితంలో ప్రత్యేకమని ప్రధాని గుర్తు చేసుకున్నారు. 2014 మే 16న లోక్‌సభ ఎన్నికల ఫలితాలు వెలువడి దేశంలో స్థిరమైన మెజార్టీ ప్రభుత్వం ఏర్పడిందని చెప్పారు. ప్రజల విశ్వాసమే తనకు అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. 'నేను 'నేను' నుంచి 'మనము' అనే మార్గాన్ని ఎంచుకున్నాను.

# నీట్ పేపర్ లీక్ కేసు- బయాలజీ లెక్చరర్ అరెస్ట్

మొదటి పేజి తరువాయి

నీట్ పరీక్షకు ముందే కొంతమంది అభ్యర్థులను సంప్రదించి ప్రత్యేక కోచింగ్ నిర్వహించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ ప్రక్రియలో ఇప్పటికే అరెస్టైన మరో నిందితురాలు మనీశా వాఘ్మారే సహకరించినట్లు అధికారులు చెబుతున్నారు. గత ఏప్రిల్ నెలలో పుణెలోని తన నివాసంలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఎంపిక చేసిన విద్యార్థులకు ప్రశ్నలు, సమాధానాలు చెప్పినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఆ సమయంలో విద్యార్థులు ఆమె చెప్పిన ప్రశ్నలను నోట్‌బుక్‌లలో రాసుకున్నారని అధికారులు తెలిపారు. మే 3న జరిగిన నీట్-యూజీ పరీక్షలో అదే ప్రశ్నలు రావడంతో పేపర్ లీక్ వ్యవహారం బయటపడిందని పేర్కొన్నారు. ఈ కోచింగ్ తరగతులకు హాజరైన విద్యార్థుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు సీబీఐ అనుమానిస్తోంది. ఈ కేసులో ఇప్పటికే అరెస్టైన కెమిస్ట్రీ నిపుణుడు ప్రొఫెసర్ పీవీ కులకర్ణి విచారణలో బయటపడిన వివరాల ఆధారంగానే మనీశా మందరే అరెస్టు జరిగినట్లు సమాచారం. లాతూర్‌కు చెందిన కులకర్ణి కూడా గతంలో ఎన్నో సంవత్సరాలుగా నీట్ ప్రశ్నాపత్రాల రూపకల్పనకు సంబంధించిన కమిటీల్లో పనిచేసినట్లు సీబీఐ వెల్లడించింది. ఆయన తనకు ఉన్న గోప్య సమాచారం దుర్వినియోగం చేసి విద్యార్థులకు ముందుగానే ప్రశ్నలు చెప్పినట్లు ఆరోపణలు ఉన్నాయి. సీబీఐ ప్రకారం, కులకర్ణి కూడా ఏప్రిల్ చివరి వారంలో తన ఇంట్లో ప్రత్యేక కోచింగ్ తరగతులు నిర్వహించి ప్రశ్నలు, ఆప్షన్లు, సమాధానాలను విద్యార్థులకు చెప్పినట్లు గుర్తించారు. ఈ తరగతులకు హాజరయ్యేందుకు విద్యార్థుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. విద్యార్థులు రాసుకున్న ప్రశ్నలు మే 3న నిర్వహించిన అసలు పరీక్షలో యథాతథంగా రావడంతో వ్యవహారం తీవ్ర వివాదానికి దారితీసింది. నీట్- యూజీ పరీక్ష మే 3న దేశవ్యాప్తంగా జరిగింది. దేశంలోని 551 నగరాలతో పాటు విదేశాల్లోని 14 కేంద్రాల్లో పరీక్ష జరిగింది. దాదాపు 23 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు నమోదు చేసుకున్నారు. అయితే పరీక్ష అనంతరం పేపర్ లీక్‌పై ఆరోపణలు రావడంతో దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఎన్‌టీఏ వెల్లడించిన వివరాల ప్రకారం, మే 7 సాయంత్రం తమకు అక్రమాలపై సమాచారం అందింది. వెంటనే మరుసటి రోజు ఆ వివరాలను కేంద్ర దర్యాప్తు సంస్థలకు పంపినట్లు తెలిపింది. అనంతరం సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు ప్రారంభించింది. దర్యాప్తులో భాగంగా పుణె, లాతూర్, ఢిల్లీ సహా పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించిన సీబీఐ, పేపర్ లీక్‌కు సంబంధించి ఇప్పటివరకు తొమ్మిది మందిని అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో ఇంకా మరికొందరి పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో దర్యాప్తును మరింత విస్తరించినట్లు అధికారులు చెబుతున్నారు. దేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మక వైద్య ప్రవేశ పరీక్షగా భావించే నీట్‌లో ఇలాంటి అక్రమాలు బయటపడటం విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పరీక్షల పారదర్శకతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీబీఐ వర్గాలు సూచిస్తున్నాయి.

6రోజుల్లో 6వేల కిలోమీటర్ల నాన్ స్టాప్ జర్నీ- అరేబియా సముద్రం దాటి వెళ్తున్న అమూర్ ఫాల్కన్

ఈ మేరకు ఎక్స్ లో పోస్ట్ చేశారు. '2025 నవంబర్ లో మణిపుర్‌లోని తమేంగ్‌లాంగ్ జిల్లాలో ఉన్న చియులువాన్ ప్రాంతంలో ఈ మూడు అమూర్ ఫాల్కన్లకు శాటిలైట్ ట్యాగ్‌లు అమర్చాం. ఈ పక్షులు దక్షిణాఫ్రికాలోని తమ శీతాకాల నివాస ప్రాంతాల్లో నాలుగు నెలలకుపైగా గడిపిన తర్వాత ఇప్పుడు వసంతకాల వలస ప్రయాణాన్ని ప్రారంభించాయి. తూర్పు ఆసియాలోని తమ సంతానోత్పత్తి ప్రాంతాలకు భారత్ మీదుగా తిరిగి వెళ్తున్నాయి. సోమాలియా నుంచి ఈశాన్య భారతదేశం వరకు ఈ అమూర్ ఫాల్కన్లు దాదాపు 6,000 కిలోమీటర్ల దూరాన్ని ఆరు రోజుల్లో ఎక్కడా ఆగకుండా ప్రయాణిస్తాయి' అని కేంద్ర మంత్రి తెలిపారు.

అరేబియా సముద్రం దాటి!

శాటిలైట్ ట్యాగ్ అమర్చిన ఆడ అమూర్ ఫాల్కన్ అలాంగ్ ప్రస్తుతం భారత పశ్చిమ తీర ప్రాంతం వైపు వస్తోందని భూపేందర్ యాదవ్ తెలిపారు. సోమాలియా నుంచి మే 15 తెల్లవారుజామున ప్రయాణం ప్రారంభించిన ఈ పక్షి ప్రస్తుతం అరేబియా సముద్రాన్ని దాటుతోందని పేర్కొన్నారు. అనుకూలమైన గాలులు వీచడంతో ఈ సముద్ర ప్రయాణాన్ని మూడు రోజుల్లో నాన్‌స్టాప్‌గా పూర్తి చేసే అవకాశం ఉందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అలాంగ్‌తో పాటు ట్యాగ్ చేసిన మగ పక్షి అపాపాంగ్ గతంలో సోమాలియా నుంచి మధ్య భారత్ వరకు 4,750 కి.మీ దూరాన్ని కేవలం 95 గంటల్లో నాన్‌స్టాప్‌గా పూర్తి చేసింది.

అమూర్ ఫాల్కన్ విశేషాలు

అమూర్ ఫాల్కన్ అనేవి ప్రపంచంలోనే అత్యంత విశిష్టమైన దీర్ఘదూర వలస పక్షుల్లో ఒకటి. ఇది కేవలం 150 గ్రాముల బరువు మాత్రమే ఉంటుంది. అంటే ఒక సోప్ బార్ బరువుతో సమానం. ప్రతి సంవత్సరం ఈ పక్షి సైబీరియా, మంగోలియా, ఉత్తర చైనా ప్రాంతాల్లోని సంతానోత్పత్తి ప్రాంతాల నుంచి దక్షిణాఫ్రికా వరకు దాదాపు 29,000 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. ఇది భూమి చుట్టుకొలతలో దాదాపు మూడు- వంతుల దూరంతో సమానం. అంతేకాదు, ఈ ప్రయాణాన్ని ఏడాదికి రెండుసార్లు పూర్తి చేస్తుంది.

ఎక్కడ ఆగకుండా సముద్రాన్ని ఎలా దాటుతాయి?

దీనికి ప్రధాన కారణం శరీరంలో నిల్వ చేసుకునే కొవ్వు. సముద్ర ప్రయాణానికి ముందు అమూర్ ఫాల్కన్లు మణిపుర్‌లోని తమేంగ్‌లాంగ్ ప్రాంతంలో పెద్ద ఎత్తున గుంపులుగా చేరుతాయి. అక్కడ లక్షకుపైగా పక్షులు చెదపురుగులను విపరీతంగా తింటాయి. దీనినే హైపర్‌ఫాజియా అంటారు.

# తెలంగాణలో భూముల రేట్లకు రెక్కలు.. ఒక్కసారిగా రూ.15 లక్షలు పెంపు!


మొదటి పేజి తరువాయి

### ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చిస్తాం:

రాష్ట్రంలో తొలివిడత మూడున్నర లక్షలకు పైగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా ఇంతవరకు సుమారు 1.32 లక్షల ఇండ్లు పూర్తయ్యాయని జూన్ నెలాఖరుకల్లా 68-72 వేల ఇండ్లు శ్లాబ్‌ల నిర్మాణం పూర్తవుతుందన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూన్ 2న ఆదిలాబాద్‌లో ప్రారంభిస్తారని తెలిపారు. 2వ విడత మంజూరులో వివిధ రకాల వెసులుబాట్లను కల్పిస్తామని అన్నారు. గోడలు, బేస్‌మెంట్ లెవెల్, శ్లాబ్ వరకు ఉన్న గోడలు, శ్లాబ్ లేని ఇండ్లకు కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఒక్కో నియోజకవర్గానికి ఎన్ని ఇండ్లు మంజూరు చేయాలనే అంశాన్ని కూడా ఈనెల 21న క్యాబినెట్‌లో చర్చించి ప్రకటిస్తామని తెలిపారు. గత 25 రోజులుగా రాష్ట్రంలో ఉమ్మడి జిల్లాల పరిధిలో రెవెన్యూ, హౌసింగ్, స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్, సర్వే అంశాలపై విస్తృతంగా చర్చించామని, ప్రజా ప్రతినిధుల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలు స్వీకరించి కొన్ని విషయాలపై అక్కడికక్కడే నిర్ణయాలు తీసుకొని పరిష్కరించామన్నారు.

### 3-4 నెలల్లో సర్వర్ సమస్యకు పరిష్కారం:

ఈ సారి ప్రత్యేకంగా కలెక్టర్లు లేదా అదనపు కలెక్టర్లు, డిఎఫ్ఓలను సమావేశపరిచి రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దులపై చర్చించి రోవర్ల సాయంతో సరిహద్దుల గుర్తింపుపై ఒక అవగాహన కల్పించాం.



సరిహద్దులను కచ్చితంగా ఖరారు చేసేలా ఆదేశించామని, 1/70 సమస్యపై కూడా చర్చించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కొన్ని దశాబ్దాల నుంచి రెవెన్యూ ఫారెస్ట్ మధ్య భూ సరిహద్దు వివాదాలు ఉన్నాయని వీటి పరిష్కారానికి జాయింట్ సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపబోతున్నామన్నారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో 70 రెవెన్యూ గ్రామాలను గుర్తించి సమగ్ర సర్వే కార్యక్రమం చేపడతామన్నారు. రిజిస్ట్రేషన్ల సమయంలో సర్వర్ల డౌన్ అంశంపై దృష్టి సారించి కొత్త సాఫ్ట్ వేర్ ఏర్పాటుకు టెండర్లు పిలిచినట్లు తెలిపారు. సుమారు 14.08 కోట్లతో టెండర్ ఖరారు అయిందని మరో 3-4 నెలల్లో ఈ సమస్య తీరుతుందన్నారు. గత ప్రభుత్వహయాంలో అసంపూర్తిగా ఉండిపోయిన 2బిహెచ్‌కే ఇండ్లకు సంబంధించి పాతరేట్లతో పూర్తి చేసేలా కాంట్రాక్టర్లను కోరామని అత్యధిక శాతం ఈ పనుల పూర్తికి ముందుకు రానందున లబ్దిదారులను ఎంపిక చేసి వారికే మిగిలిన మొత్తాన్ని ఇస్తూ వారిచేతనే పూర్తిచేయించేలా నిర్ణయించామన్నారు. ఈమేరకు ఈనెలాఖరులోగా ఇటువంటి ఇండ్లను గుర్తించేలా కలెక్టర్లకు ఆదేశాలిచ్చామన్నారు. పలు ప్రాంతాల్లో పదికిపైగా ఇండ్లు కలిగిన టవర్లను గుర్తించి వాటికి పాలకవర్గాన్ని ఏర్పాటు చేస్తూ, వాటి దిగువ కమర్షియల్ షాపులను లీజుకు బదులు పూర్తిగా బహిరంగ వేలంలో విక్రయించి ఆ మొత్తాన్ని ప్రభుత్వ ప్రాతినిధ్యం కలిగిన పాలక వర్గం ఎకౌంట్‌లో వేయాలని నిర్ణయించామని తెలిపారు.

### ఈ నెలాఖరు వరకు భూముల ధరలు క్రమబద్ధీకరణ:

రాష్ట్రంలో భూముల ధరలను సవరించాలని కొన్ని ప్రాంతాల వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చుతగ్గులున్న భూముల ధరలను క్రమబద్ధీకరించాలని ఇటీవల జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. దీనికి అనుగుణంగా ఈనెల చివరిలోగా భూముల ధరలను సవరించి అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 2022 సంవత్సరంలో ఆరునెలలు తిరగకుండానే రెండు సార్లు భూముల ధరలను అశాస్త్రీయ పద్ధతిలో పెంచారని అన్నారు. ఆర్థిక నిపుణులైన అరవింద్ సుబ్రహ్మణ్యం సలహాలు, సూచనల మేరకు శాస్త్రీయ పద్ధతిలో విశ్లేషించి భూముల ధరలను సవరిస్తున్నామని వెల్లడించారు. గత ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు సుమారు 38 వేల ఇండ్లకు లబ్దిదారులను ఖరారు చేసింది. తర్వాత ఏడాది పాటు సైంటిఫిక్ సర్వే నిర్వహించగా వీరిలో సుమారు 16వేల మంది అసలు ఆ ఇండ్లలో దిగలేదని తేలింది. హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో ఉంటూ రోజూ సుమారు 25 కిలోమీటర్ల దూరం ప్రయాణించలేని పేదలకు వారు ఉన్న ప్రాంతాలకు సమీపంలోనే ఇండ్లను కేటాయించాలని నిర్ణయించామన్నారు. అర్హులను ఎంపిక చేసి యుద్ధ ప్రాతిపదికన కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పిస్తాం. జిహెచ్ఎంసీ పరిధిలో మూడు కార్పోరేషన్లలో పేదలకు ఇండ్ల సౌకర్యం కల్పిస్తాం.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలి.

## కేంద్ర ప్రభుత్వ అసమర్థతే ధరల పెంపుకు కారణం

## ప్రజలు ఉద్యమించాలని దండి వెంకట్ పిలుపు



హైదరాబాద్, మే 16 (వార్త నిర్భయం). పెట్రోల్, డీజిల్ ధరల పెంపును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దండి వెంకట్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత 12 ఏళ్లుగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ కేంద్ర ప్రభుత్వం దేశాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని ఆరోపించారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఆధిపత్య కార్పొరేట్ ఆర్థిక విధానాల వల్ల దేశంలో ద్రవ్యోల్బణం, లోటు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజలపై ఆర్థిక భారం పడిందని అన్నారు. కూరగాయలు, పెట్రోల్, గ్యాస్, ఇంటి అద్దెలు చెల్లించలేని పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. పెద్ద నోట్ల రద్దుతో లక్షలాది చిన్న, మధ్యతరహా పరిశ్రమలు మూతపడి కోట్లాది మంది చిరు వ్యాపారులు నష్టపోయారని చెప్పారు. రష్యా, ఇరాన్ నుంచి పెట్రోల్, డీజిల్ ఉత్పత్తులను కొనుగోలు చేయవద్దని అమెరికా ఆదేశాలకు కేంద్ర బీజేపీ ప్రభుత్వం తలవంచడంతో దేశ ప్రజలు భారీ మూల్యం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని దండి వెంకట్ ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ప్రజలు ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ ప్రజలను త్యాగాలకు సిద్ధం కావాలని చెబుతున్న మోదీ ప్రభుత్వం, ప్రభుత్వ బ్యాంకులను లూటీ చేసి విదేశాలకు పారిపోయిన వారి నుంచి లక్షల కోట్ల రూపాయలు రాబడితే ప్రజలు త్యాగాలు చేయాల్సిన అవసరం ఉండదని అన్నారు.

# తుంపల్లిలో అక్రమ మట్టి తరలిస్తున్న సర్పంచ్

## మైనింగ్ పర్మిషన్ లేకుండా మట్టి తరలిస్తున్నారని స్థానికుల ఆరోపణ

## ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఎమ్మార్వో సి ఐ ఎస్సై అధికారులు స్పందించడం లేదని ఆవేదన




ఆత్మకూర్ మే 16 (వార్త నిర్భయం): ఆత్మకూరు మండలం తుంపల్లి గ్రామంలో సర్పంచ్ భర్త భావని దామోదర్ రెడ్డి అక్రమంగా మట్టి తరలిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 81 సర్వే నెంబర్‌లో నూతనంగా నిర్మిస్తున్న సబ్ స్టేషన్ పనుల కొరకు మట్టిని చదును చేస్తున్న క్రమంలో మట్టిని ఇష్టారాజ్యంగా తరలిస్తున్నారని ఆరోపించారు. సొంత అవసరాల కోసం మైనింగ్ పర్మిషన్ లేకుండా మట్టి తరలింపు జరుగుతోందని చెప్పారు. అక్రమ మట్టి తరలింపుపై స్థానికులు ఎమ్మార్వో, ఎస్సై, సీఐకి ఫోన్ చేసి ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల అక్రమాలు కొనసాగుతున్నాయని మండిపడుతున్నారు. సబ్ స్టేషన్ నిర్మాణ పనుల కోసం మట్టి చదును చేస్తున్న కాంట్రాక్టర్ అక్రమంగా తన సొంత అవసరాలకు సర్పంచ్ దామోదర్ రెడ్డి తరలిస్తున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. స్థానికులు మాత్రం వెంటనే అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు

# జాడి జమాల్ పూర్ లో అగ్ని ప్రమాదం






చేతికొచ్చిన పంట కళ్ళముందే అగ్నిపాలు బోధన్ గ్రామీణ వార్త నిర్భయం మే 16: బోధన్ మండలం జాడిజమల్పూర్ గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రైతు ఆలూరి రామకృష్ణకు చెందిన మొక్కజొన్న బస్తాలు పూర్తిగా కాలిబూడిదయ్యాయి. కంటిముందే శ్రమ అంతా అగ్నిపాలవడంతో బాధితుడు కన్నీరుమున్నీరవుతున్నాడు. చేతికందివచ్చిన పంటను కోల్పోయి తీవ్రంగా నష్టపోయిన సదరు రైతును ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించి తగిన నష్టపరిహారంతో ఆదుకోవాలని గ్రామస్తులు, స్థానిక రైతులు కోరుతున్నారు.

# జడ్చర్లలో దారుణం - విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న యువతి దారుణ హత్య


## ప్రేమ పేరుతో గత కొన్ని రోజులుగా వేధింపులు

## యువకుడిని పట్టుకుని దేహశుద్ధి చేసిన స్థానికులు





జడ్చర్ల మే16, వార్త నిర్భయం



జడ్చర్ల మున్సిపాలిటీలో దారుణమైన సంఘటన చోటుచేసుకుంది. డ్యూటీ ముగించుకుని ఇంటికి వెళ్తున్న యువతిని ఓ యువకుడు కత్తితో దాడి చేసి హత్య చేశాడు. జడ్చర్ల పట్టణంలోని నిమ్మబావిగడ్డ ప్రాంతానికి చెందిన వైష్ణవి (22) పోలేపల్లి సెజ్ లోని ఎస్వీ కేయం పాఠశాలలో విధులు నిర్వహిస్తోంది. రోజూ లాగే స్కూల్ ముగియగానే ఇంటికి బయల్దేరింది. ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా వైష్ణవిని వేధిస్తున్న హైదరాబాద్‌కు చెందిన రామచందర్ అనే యువకుడు ఆమెను అడ్డుకుని వేధింపులకు గురిచేశాడు. ఇంటి వద్దకు రాగానే వెంట తెచ్చుకున్న కత్తితో దాడి చేశాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో వైష్ణవి అక్కడికక్కడే మృతి చెందింది. ఇది గమనించిన స్థానికులు పారిపోతున్న నిందితుడు రామచందర్‌ను పట్టుకుని దాడి చేశారు. ఈ దాడిలో అతడు కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. దారుణ హత్యకు గురై ప్రాణాలు కోల్పోయిన వైష్ణవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై భగ్గుమన్న బీఆర్ఎస్

## మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో భారీ ధర్నా..!

## పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుకు నిరసనగా

## వరంగల్ కాశీబుగ్గ, న్యూ పెట్రోల్ బంకులో బీఆర్ఎస్ మెరుపు ధర్నా

## కేంద్రంలోని మోదీ, రాష్ట్రంలోని రేవంత్ సర్కార్‌లపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.





వరంగల్ ప్రతినిధి మే 16 (వార్త నిర్భయం) దేశంలో, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ రేట్లను విచ్చలవిడిగా పెంచుతూ సామాన్య ప్రజలపై పెను భారం మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు శనివారం నాడు రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఇందులో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశీబుగ్గ పరిధిలో గల వివేకానంద జూనియర్ కాలేజ్ పక్కన ఉన్న న్యూ పెట్రోల్ బంక్ వద్ద బీఆర్ఎస్ శ్రేణులు భారీ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించాయి. వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ నాయకత్వంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. “పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి”, “సామాన్యుడిపై భారం మోపిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి నశించాలి” అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 12 ఏళ్లలో రూ. 43 లక్షల కోట్ల దోపిడీ: ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగియగానే పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచి సామాన్యుడి నడ్డి విరిచారని మండిపడ్డారు. గత 12 ఏళ్లలో పెట్రోల్, డీజిల్ రేట్లను ఏకంగా 32 రూపాయలు పెంచి, దేశ ప్రజల నుంచి రూ. 43 లక్షల కోట్లు కొల్లగొట్టిన ఘనత ప్రధాని నరేంద్ర మోదీదేనని విమర్శించారు. కార్పొరేట్ దొంగల గురువు మోదీ: నీరవ్ మోదీ, విజయ్ మాల్యా వంటి ఆర్థిక నేరగాళ్లకు చెందిన కార్పొరేట్ కంపెనీలకు వేల కోట్ల రూపాయల అప్పులను మాఫీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం, సామాన్య ప్రజలను మాత్రం నిలువునా దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. “ఇదేనా మోదీ.. మీ దేశం కోసం.. ధర్మం కోసం..?” అని ప్రశ్నించారు. మోదీ దేశ గురువు కాదు.. దేశ ప్రజల జేబులు కొల్లగొడుతున్న కార్పొరేట్ దొంగల గురువు అని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు: గతంలో కేసీఆర్ పై పొడుగు పొడుగు మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు పెట్రోల్‌పై సబ్సిడీ ఎందుకు మాఫీ చేయడం లేదని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. పెట్రోల్, డీజిల్ రేట్ల పెంపుపై వరంగల్ బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎందుకు మాట్లాడడం లేదు ప్రశ్నించారు. 2029లో గద్దె దించడం ఖాయం: సామాన్య ప్రజలను ఇటు కేంద్రంలో, అటు రాష్ట్రంలో దోచుకుంటున్న బీజేపీ, కాంగ్రెస్ ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని, 2029 ఎన్నికల్లో ఈ రెండు పార్టీలను గద్దె దించడం ఖాయమని స్పష్టం చేశారు. శ్రీరాముడు, దేవుళ్ల పేరుతో రాజకీయం చేస్తూ ప్రజలను పీడిస్తున్న ఈ బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నుంచి ప్రజలకు త్వరలోనే విముక్తి కలగాలని ఆకాంక్షించారు. ఈ ధర్నా కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు, సామాన్య ప్రజలు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు.

# వరంగల్ లెబర్ కాలొని లొ రాయాల్ కార్ మెకానిక్ సెంటర్ ఓపెన్.

## డిసిసి అధ్యక్షుడు అయూబ్.మీర్ ఇదీరీస్‌ఆలి చేతుల మీదుగా రాయాల్ కార్ మెకానిక్ సెంటర్ ప్రారంభం

## మీర్ ఇదీరీస్‌ఆలి తో కలిసి రిబ్బన్ కట్ చేసిన అయూబ్.





వరంగల్ ప్రతినిధి మే 16 (వార్త నిర్భయం ) నగరంలోని నర్సంపేట రొడ్ లెబర్ కాలని ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన రాయాల్ కార్ మెకానిక్ సెంటర్ ను కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా డీసీసీ అధ్యక్షుడు తొ హజ్రత్ మీర్ ఇదీరీస్‌ఆలి హెజజ్ బయాబానీ సాహిబ్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఈ ప్రాంతంలో కార్ మెకానిక్ షప్ లెదన చుట్టుపక్కల గ్రామాల వాహన దారుల కు ఈ షప్ ఉపయోగకరమని అన్నారు. ఈ రోజు మహమ్మద్ రఫి మెకానిక్ షప్ ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించటం శంతౌశనియామాని తెలిపారు. ఈ సందర్భంగా రఫి కి శుభాకాంక్షలు తెలిపారు. రాయాల్ కార్ మెకానిక్ సెంటర్ ప్రొప్రేటర్ ముహమ్మద్ రఫి మాట్లాడుతూ పిలవగానే వాచిన వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయుబ్. హజ్రత్ మీర్ ఇదీరీస్‌ఆలి హెజజ్ బయాబానీ సాహిబ్. ఉర్దూ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షుడు మహ్మద్ సాజిద్ పాషా కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి యాసీన్.. మహ్మద్ సిరాజ్. అక్బర్. సయ్యద్ యాక్బుల్. జఫర్. స్థానిక ప్రజాప్రతినిధులు, యువకులు, మరియు ప్రజాలు పాల్గొన్నారు.

# 2028 లో బీసీలదే అధికారం

## తెలంగాణ గడ్డ బీసీలకు అడ్డాగా మారింది

## జూలై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్

## రాజ్యాధికారమే లక్ష్యంగా బిసీ సమాజంలో చైతన్యం





సూర్యాపేట బ్యూరో మే 16 వార్త నిర్భయం


సూర్యాపేట: 2028 లో బీసీలు తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టడం ఖాయమని, తెలంగాణ గడ్డ బీసీలకు అడ్డాగా మారిందని ఈ సునామీని ఎవరు ఆపలేరని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా కేంద్రంలో శనివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజ్యాధికారం లక్ష్యంగా బీసీ సమాజంలో రాజకీయ చైతన్యం పెరిగిందని చెప్పారు. పిడికెడు శాతం ఉన్న వారి పాలన ఇంకెన్నాళ్ళని ప్రశ్నించారు. బీసీలు బలమైన శక్తిగా ఎదిగారని ఇక అగ్రకులాల ఆటలు సాగవని 2034 వరకు రేవంత్ రెడ్డి సీఎం గా కొనసాగుతా అంటున్నాడని, బిఆర్ఎస్ లో కూడా సార్ రావాలి ముఖ్యమంత్రి కావాలని ప్రగల్భాలు పలుకుతున్నారని, పదేళ్ల పరిపాలన సరిపోదా అని ఎద్దేవా చేశారు. సింహభాగం ఉన్న బీసీలను పాలకులుగా కాకుండా పాలితులుగా జెండాలు మోసేవారిగా, ఓట్లు వేసే యంత్రాలుగా అణచివేస్తున్నారని ఆక్షేపించారు. జూలై 12న హైదరాబాదులో బీసీల రాజకీయ ప్లీనరీ, ఆగస్టు 7న జాతీయ ఓబిసి సమావేశం, సెప్టెంబర్ లో బీసీల రాజ్యాధికార రథయాత్ర రాష్ట్రవ్యాప్తంగా మూడు నెలలు పల్లె నుంచి పట్టణ వరకు రాజకీయ దామాషా రాజ్యాధికారమే లక్ష్యంగా కొనసాగుతుందని, హైదరాబాదులో డిసెంబర్ లో 10 లక్షల మందితో రాజకీయ యుద్ధభేరిని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు సత్తా చాటి అగ్రకులాల్లో వణుకు పుట్టించారని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూర మల్సూర్ గౌడ్, బీసీ ఐకాస చైర్మన్ జాజుల లింగం గౌడ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఉప్పల మధు యాదవ్, బీసీ టీచర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు బెల్లంకొండ రామమూర్తి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చల్లమల్ల నరసింహ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బెల్లంకొండ సైదులు, ప్రధాన కార్యదర్శి నేరెళ్ల దేవరాజు యాదవ్, అసోసియేటెడ్ అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పోతురాజు నరసయ్య, జిల్లా కన్వీనర్ సూర్య గౌడ్, రాచకొండ సురేష్ గౌడ్, బైరు విజయకృష్ణ, తండు అంజయ్య, అబ్బ గాని వెంకటయ్య, పిల్లుట్ల శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు

# రాంపల్లి డబుల్ బెడ్ రూమ్ దేవాలయ స్థలాల పెండింగ్ సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## - కలెక్టర్ కు వినతిపత్రం అందజేసిన రాంపల్లి డబల్ బెడ్ రూమ్ కాలనీవాసులు..

హైదరాబాద్ బ్యూరో, మే 16 (వార్త నిర్భయం)

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ 6240 కుటుంబ సభ్యుల సమస్యల గురించి కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందించడం జరిగింది. ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి వెల్ఫేర్ ఫౌండేషన్, రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ తరపున తెలియజేస్తున్నాము. ఈ రోజు రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్ కాలనీలో దేవాలయం, మసీదు, చర్చ్ మరియు సేవాలాల్ దేవాలయం స్థలాల పెండింగ్ సమస్యల గురించి కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించాము. ఈ విషయంపై మేడ్చల్--మల్కాజిగిరి కలెక్టర్ కి మరియు అదనపు కలెక్టర్ కి వినతి పత్రం అందజేశాము. వారు సానుకూలంగా స్పందించి, వెంటనే స్థల పరిశీలన చేసి అనుమతులు ఇవ్వడానికి ఈ విషయాన్ని కీసర ఎమ్మార్వో కార్యాలయానికి ఫార్వర్డ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాంపల్లి 2 బి హెచ్ కె దేవాలయ కమిటీ చైర్మన్ వెంకట్ , జనరల్ సెక్రటరీ కంపల్లి రవి, కమిటీ సభ్యులు తోట మోహన్ , లక్ష్మణ్ యాదవ్ మరియు 23వ బ్లాక్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. మన కాలనీలో అన్ని మతాల ప్రజలకు అవసరమైన ప్రార్థనా స్థలాలు త్వరలోనే అనుమతులు పొందాలని ఆశిస్తున్నాము. ధన్యవాదాలు, ఆర్ ఆర్ ఆర్ టి ఆర్ వి వెల్ఫేర్ ఫౌండేషన్ రాంపల్లి డబుల్ బెడ్‌రూమ్.




నిర్భయం



# మారోజు వీరన్న ఆశయం...టిఆర్ పి తోనే సాధ్యం

## అమరవీరుల కుటుంబాలకు అండగా నిలబడతాం







లిసూర్యాపేట బ్యూరో మే 16 వార్త నిర్భయం

బడుగు,బలహీన వర్గాలకు వ్యతిరేకంగా పనిచేసిన అగ్రవర్ణ కులాలకు పోరాడిన గొప్ప నాయకుడు మారోజు వీరన్న అదే కొనసాగింపుగా నేడు అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా బడుగుల అభ్యున్నతే ధ్యేయంగా తెలంగాణ రాజ్యాధికార పార్టీ పుట్టిందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. శనివారం రాత్రి జిల్లా కేంద్రంలో గల గాంధీ పార్క్ లో బహుజన సామాజిక వేత్త ,తెలంగాణ అస్తిత్వ పోరాటం యోధుడు మారోజు వీరన్న 27 వర్ధంతి సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ... బీసీ ఎస్సీ, ఎస్టీ బహుజనల రాజ్యాధికారం కోసం ఆనాడే ఈ ప్రాంత గడ్డ ఇదే స్థలంలో మారోజు వీరన్న గర్జించిన తీరని గుర్తు చేశారు. దీనిని జీవించుకోలేని ఆనాటి చంద్రబాబు టీడీపీ ప్రభుత్వం మారోజు వీరన్నను హైదరాబాద్ తన నివాసం నుండి కరీంనగర్ సిరిసిల్ల ప్రాంత అడవుల్లో బూటకపు ఎన్కౌంటర్ చేసిందని 1997లో వీర మరణం పొందారు. అని స్పష్టం చేశారు. మారోజు వీరన్న స్ఫూర్తితో ఎందరో తెలంగాణ బహుజన రాజ్యం ఏర్పాటు కోసం ఎంతోమంది తన ప్రాణాలు పణంగా పెట్టి అమరులయ్యారని అమరవీరులకు విప్లవ జోహార్లు అమర వీరుల కుటుంబాలను తెలంగాణ రాజ్యాధికార పార్టీ ప్రభుత్వంలో సముచిత స్థానం కల్పించి కడుపున పెట్టి చూసుకుంటామని మల్లన్న హామీ ఇచ్చారు.రాష్ట్రశీలో నేడు అగ్ర వర్ణాల ఆధిపత్యం ఇంకా కొనసాగుతూనే ఉంది దీనికి చరమగీతం పాడే రోజు 2028 అని సూర్యపేట శాసన సభ్యునిగా వట్టె జానయ్యని గెలిపించుకోవాలని మల్లన్న పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మనమెంతో మన వాటా అంతే అని తేల్చి చెప్పారు. ఒక్కక్క నియోజక వర్గంలో 70 నుండి 80 ఉన్న మన ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీలు ఉన్నప్పటికీ అధికారం వాళ్ళకి అప్పచెప్పి వారి చేతుల్లోనే 70 ఏళ్లుగా బ్రతకాల్సిన పరిస్థితి ఏర్పడ్డఅందుకోసం నాడు మారోజు వీరన్న కలలు కన్న కులం,వర్గం, లింగబేదం లేని సమాజాన్ని మనం నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ముఖ్యంగా బహుజనులు అధికారం కొస్తే బీసీ యువత అన్ని రంగాల్లో ముందుంటుందని.. వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాది వేసే ఎందుకే నా ఈ బహుజన రాజ్యాధికార పోరాటమని మల్లన్న తేల్చి చెప్పారు.

### అగ్రవర్ణాల దోపిడిని తిప్పి కొట్టాలి

తెలంగాణ రాష్ట్రంలో ఎనిమిది శాతం కూడా లేని రెడ్డి వెలుమలు రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొని 70 ఏళ్లుగా బీసీలను అన్ని రంగాల్లో అనగా తొక్కుతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అగ్రకుల దొంగల ప్రలోభాలకు బడుగు బలహీన వర్గాల ప్రజలు తలగకుండా అంబేద్కర్ ఆశించిన విధంగా ఓట్లతోనే సమాధానం చెప్పి తెలంగాణలో బహుజన బిడ్డలు ఆశించిన విధంగా సామాజిక రాజ్యాధికారం తేవాలని పిలుపునిచ్చారు.

### అమరవీరుల కుటుంబాలకు సన్మానం

తెలంగాణ సంక్షేమం బహుజన రాజ్యం కోసం మారోజు వీరన్న పిలుపుతో పోరాటానికి నడుము బిగించి నాటి ప్రభుత్వ పాలనలో అమరులైన బహుజనుల బిడ్డల కోల్పోయిన అమరవీల కుటుంబ సభ్యులను సభలో ఘనంగా శాలువాతో సత్కరించి పాదాభివందనం చేశారు.ఈ కార్యక్రమంలోపార్టీ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పటేల్ వనజ,రాష్ట్ర నాయకులు దండ రాజన్న,మాదం రజనీ కుమార్,ఓదెలు యాదవ్, బెల్లంకొండ నీరజ్ గౌడ్,కొమ్ముల ప్రవీణ్ రాజ్,జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య,మైనారిటీ అధ్యక్షులు మీర్ అక్బర్,పట్టణ అద్యక్షులు కుంభం నాగరాజు, నేలచర్ల మధు,బొల్లె సైదులు, ఏషబోయిన మల్లేష్ యాదవ్, వీరన్న , శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్చర్ల లో గంజాయి స్వాధీనం

## పాట్నా వ్యక్తి అరెస్ట్: 3.15 కేజీలు, యాక్టివా సీజ్

జడ్చర్ల టౌన్, మే 16 వార్త నిర్భయం

బీహార్ రాష్ట్రం నుంచి గంజాయిని తీసుకొచ్చి జడ్చర్ల ప్రాంతంలో విక్రయిస్తున్న పాట్నాకు చెందిన ఉపేందర్ అనే వ్యక్తిని ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడి వద్ద నుంచి 3.15 కేజీల గంజాయి, ఒక సెల్‌ఫోన్, హోండా యాక్టివా వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు మహబూబ్‌నగర్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నరసింహారెడ్డి తెలిపారు.శనివారం జడ్చర్ల ఎక్సైజ్ పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన కేసు వివరాలు వెల్లడించారు. బాలానగర్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు విశ్వసనీయ సమాచారం రావడంతో సీఐ విప్లవరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు కార్తీక్ రెడ్డి, నాగరాజు, సిబ్బందితో ప్రత్యేక బృందం తనిఖీలు చేపట్టింది. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించగా, బీహార్ రాష్ట్రంలోని పాట్నాకు చెందిన ఉపేందర్‌గా గుర్తించారు. అతడి వద్ద 3.15 కేజీల గంజాయి, విక్రయాలకు వాడుతున్న సెల్‌ఫోన్, యాక్టివా ౨+ 06 ూా 3311 వాహనాన్ని సీజ్ చేశారు. సీజ్ చేసిన గంజాయి విలువ రూ.40 వేలు.నిందితుడు బీహార్ నుంచి తెచ్చిన గంజాయిని వివిధ ప్రాంతాల్లో కిలో రూ.5 వేలకు కొని, 5 గ్రాముల ప్యాకెట్లుగా చేసి ఒక్కో ప్యాకెట్ రూ.400కు జడ్చర్లలో విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది.నిందితుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్నామని, మాదకద్రవ్యాలపై



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.గంజాయి అక్రమ రవాణా, విక్రయాలపై సమాచారం ఉంటే 9030019943, 8712658861 నంబర్లకు తెలపాలని ఎక్సైజ్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిన కేంద్రం....

### పెట్రోల్ ధరలు పెంపుతో సామాన్యులపై మోయలేని భారం....

### ధరలు తగ్గించకపోతే సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తాం...

### సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హెచ్చరిక......





సూర్యాపేట బ్యూరో మే 16 వార్త నిర్భయం

కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సి ఎన్ జి గ్యాస్ ధరలు పెంచి పేదల నడ్డి విరిచిందని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జిల్లా కేంద్రంలో వాణిజ్య భవన్ సెంటర్లో ఆటోలను తాళ్లతో లాగుతూ వినూత్న నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇప్పటికే నిత్యవసర వస్తువుల ధరలతో ఇబ్బంది పడుతున్న సామాన్యులు తాజాగా పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో పేద మధ్య తరగతి ప్రజలపై మరింత భారం పెరిగింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధరలను పెంచబోమని అబద్ధాలు ప్రచారం చేస్తూ ప్రజల నమ్మిస్తూ ఎన్నికలు ముగిసిన వెంటనే ధరలను పెంచుతూ మోసం చేస్తున్నారని విమర్శించారు. అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు పెరగడంతో ఇక్కడ కూడా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచుతున్నామని మాట్లాడుతున్న బిజెపి ప్రభుత్వం అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ తగ్గినప్పుడు ఎందుకు ఇక్కడ ధరలు తగ్గించలేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్పొరేట్ వర్గాలకు ఊడిగం చేస్తూ పేదల సంక్షేమాన్ని విస్మరిస్తుందని అన్నారు. గడిచిన 12 ఏళ్లుగా ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల కనుసన్నల్లో పాలకులు ముందుకు సాగుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక చర్యలను ప్రతి ఒక్కరూ నిరసించాలని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించని ఎడల ప్రజా ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు దంతాల రాంబాబు, గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు రేగటి లింగయ్య, పట్టణ కార్యవర్గ సభ్యులు చామల అశోక్ కుమార్, దీకొండ శ్రీనివాస్, పట్టణ మైనార్టీ నాయకులు ఎండి పాషా, ఏఐవైఎఫ్ గౌరవ పట్టణ అధ్యక్షులు కుక్కడప్పు శౌరి, పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్, పూన్నం రమేష్ ,

అయితే గాని కామేష్, గురు స్వామి, మహిళా సంఘం నియోజకవర్గ నాయకురాలు పొదిల వెంకటమ్మ, దంతాల పద్మ రేఖ, దేశ గాని హేమలత, సివిల్ సప్లై హమాలీ నాయకుడు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఎన్యుమరేటర్ కు 150-180 గణన గృహాలను మాత్రమే కేటాయించాలి

### నీట్ పేపర్ లీకేజి ని తీవ్రంగా పరిగణించాలి

### బండి సాయి భగీరథ్ పై చట్టం ప్రకారం చర్యలు చేపట్టాలి

### ---- డిటిఎఫ్ జిల్లా కమిటీ డిమాండ్



సూర్యాపేట బ్యూరో మే 16 వార్త నిర్భయం

మండు వేసవిలో జనాభా గణనలో పాల్గొంటున్న ఉపాధ్యాయులపై అదనపు భారం మోపడం సరి కాదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రేపాక లింగయ్య అన్నారు. ఈ రోజు డిటిఎఫ్ సూర్యాపేట జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు షేక్ ఉమర్ అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఒక్కొక్క ఎన్యూమరేటర్ కు 250 నుండి 300 గణన గృహాలు కూడా కేటాయించారు అన్నారు.ఇది ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధం అన్నారు.వేసవి తాపం ఒక వైపు, నెట్ లేక మరొకవైపు, ఇంటి మనిషి దొరకక ఇంకోవైపు ఒక ఇంటికి రెండు మూడు సార్లు తిరగవలసి ఉంటుంది అన్నారు. అదనంగా ఉన్న గణన గృహాలను రిజర్వు లో ఉన్న ఉపాధ్యాయులకు కేటాయించాలి అన్నారు.నీట్ పేపర్ లీకేజిని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలి అన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలి అన్నారు. పిల్లల భవిష్యత్ ను అంధకారంలోకి నెట్టవద్దు అన్నారు. బండి సాయి భగీరథ్ పై పోక్సో కేసు నమోదు అయినందున చట్టప్రకారం అతనిని శిక్షించాలి అన్నారు. చట్టం అందరికి సమానమే అని ప్రజలకు నమ్మకం కలిగించాలి అన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు బి దేవేందర్, ఏ గణిత, ఏ రాంసింగ్, జిల్లా కార్యదర్శులు పి కోటయ్య, ఎం డి సాహెబ్ అలీ, ఫజల్ ఆబ్ ఖాన్, ఆర్ నాగయ్య, రాష్ట్ర కౌన్సిలర్లు బి క్రాంతికుమార్,ఎం నాగన్న, డి సుజాత, ఎన్ వెంకన్న, ఎల్ గోపయ్య, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం కీలక నిర్ణయం.. వెండి దిగుమతులపై బ్యాన్



దేశంలోకి వెండి దిగుమతులు అకస్మాత్తుగా పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం పడకుండా చూసేందుకు, అలాగే స్థానిక వెండి వ్యాపారుల ప్రయోజనాలను కాపాడటానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ముందస్తు చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వం ఈ ఆంక్షల నుండి కొన్ని విభాగాలకు.. వెండి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వెండి దిగుమతులపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం వెండి దిగుమతి నిబంధనలను మరింత కఠినతరం చేసింది. విలువైన లోహాలపై కస్టమ్స్ సుంకాలను పెంచిన కొద్ది రోజులకే ఈ చర్య తీసుకుంటోంది. ఈ నిర్ణయం దేశీయ మార్కెట్, వాణిజ్య సమతుల్యతపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. అన్ని రూపాల్లో వెండి దిగుమతులను నిషేధించింది.దేశీయ పరిశ్రమలను రక్షించడానికి, అనవసరమైన దిగుమతులను నియంత్రించడానికి భారత ప్రభుత్వం వెండి దిగుమతులపై కొత్త ఆంక్షలను (×ఎజూశీతీ జబతీఎం) విధించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. వెండి దిగుమతుల విధానాన్ని ఉచితం కేటగిరీ నుండి మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.పాలసీ మార్పు ప్రకారం.. ఇప్పటివరకు వెండిని ఎటువంటి ప్రత్యేక అనుమతులు లేకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి వీలుండేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, దీనిని 'పరిమితం' ) కేటగిరీలోకి చేర్చారు. అంటే ఇకపై వెండిని దిగుమతి చేసుకోవాలంటే ప్రభుత్వం నుండి ముందస్తు లైసెన్స్ లేదా ప్రత్యేక అనుమతి తప్పనిసరి అవుతుంది ప్రభుత్వం ఈ ఆంక్షల నుండి కొన్ని విభాగాలకు మినహాయింపు ఇచ్చింది. ఆర్‌బీఐ (=దీ×) ద్వారా అనుమతించిన ఏజెన్సీలు, ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని నిర్దేశిత బ్యాంకులు/సంస్థలు యథావిధిగా వెండిని దిగుమతి చేసుకోవచ్చు. దేశంలోకి వెండి దిగుమతులు అకస్మాత్తుగా పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం పడకుండా చూసేందుకు, అలాగే స్థానిక వెండి వ్యాపారుల ప్రయోజనాలను కాపాడటానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ముందస్తు చర్యలు చేపట్టింది. దేశంలోకి వెండి దిగుమతులు అకస్మాత్తుగా పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం పడకుండా చూసేందుకు, అలాగే స్థానిక వెండి వ్యాపారుల ప్రయోజనాలను కాపాడటానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ముందస్తు చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వం ఈ ఆంక్షల నుండి కొన్ని విభాగాలకు.. వెండి విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వెండి దిగుమతులపై నిషేధం విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం వెండి దిగుమతి నిబంధనలను మరింత కఠినతరం చేసింది. విలువైన లోహాలపై కస్టమ్స్ సుంకాలను పెంచిన కొద్ది రోజులకే ఈ చర్య తీసుకుంటోంది. ఈ నిర్ణయం దేశీయ మార్కెట్, వాణిజ్య సమతుల్యతపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. అన్ని రూపాల్లో వెండి దిగుమతులను నిషేధించింది.దేశీయ పరిశ్రమలను రక్షించడానికి, అనవసరమైన దిగుమతులను నియంత్రించడానికి భారత ప్రభుత్వం వెండి దిగుమతులపై కొత్త ఆంక్షలను (×ఎజూశీతీ జబతీఎం) విధించింది. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం.. వెండి దిగుమతుల విధానాన్ని ఉచితం కేటగిరీ నుండి మార్పులు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.పాలసీ మార్పు ప్రకారం.. ఇప్పటివరకు వెండిని ఎటువంటి ప్రత్యేక అనుమతులు లేకుండా స్వేచ్ఛగా దిగుమతి చేసుకోవడానికి వీలుండేది. కానీ కొత్త నిబంధనల ప్రకారం, దీనిని 'పరిమితం' ) కేటగిరీలోకి చేర్చారు. అంటే ఇకపై వెండిని దిగుమతి చేసుకోవాలంటే ప్రభుత్వం నుండి ముందస్తు లైసెన్స్ లేదా ప్రత్యేక అనుమతి తప్పనిసరి అవుతుంది ప్రభుత్వం ఈ ఆంక్షల నుండి కొన్ని విభాగాలకు మినహాయింపు ఇచ్చింది. ఆర్‌బీఐ (=దీ×) ద్వారా అనుమతించిన ఏజెన్సీలు, ప్రభుత్వం నోటిఫై చేసిన కొన్ని నిర్దేశిత బ్యాంకులు/సంస్థలు యథావిధిగా వెండిని దిగుమతి చేసుకోవచ్చు. దేశంలోకి వెండి దిగుమతులు అకస్మాత్తుగా పెరగడం వల్ల కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం పడకుండా చూసేందుకు, అలాగే స్థానిక వెండి వ్యాపారుల ప్రయోజనాలను కాపాడటానికి వాణిజ్య మంత్రిత్వ శాఖ ఈ ముందస్తు చర్యలు చేపట్టి